

# కొనసాగుతూనే ఉన్నా...
# బెల్టు షాపుల దందా..!

2 లో

ఎమ్మార్పీ రేట్లకే వైన్ షాపులలో లభ్యం

బెల్ట్ షాపులలో అదనపు దోపిడీ....?

సిండికేట్ దందా అధికారులకు కనిపించడం లేదా

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు..?

ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ...!

తగ్గేదేలే అంటూ మండలంలో సిండికేట్ దందా నిర్వహిస్తున్నారు. వైన్ షాపులలో ఎమ్మార్పీకే ఇస్తున్నప్పటికీ మందుబాబులను దోచుకునేందుకు గ్రామగ్రామన బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. అంతే కాకుండా బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్కొ క్వార్టర్ పై రూ. 40 నుంచి రూ. 60 వసూలు చేస్తున్నట్టు సమాచారం. మరి ముఖ్యంగా మందు బాబులు అలవాటు పడిన బ్రాండ్లు వైన్ షాపులలో లేకపోవడంతో వేరే గత్యంతరం లేక బెల్ట్ షాపుల బాట పడుతున్నారు.

■ టేకులపల్లి, ప్రజాజ్యోతి




# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

గురువారం | 28 | మార్చి | 2024 | పేజీలు: 4


## ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 27, ప్రజాజ్యోతి:** వేసవికాలంలో ప్రతి ఇంటికి త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మిషన్ భగీరథ ఈ ఈ , డి ఈ లు, పబ్లిక్ హెల్త్ డి ఈ లు,ఎంపీడీవోలు, ఎంపీలు,మరియు స్పెషల్ ఆఫీసర్లతో త్రాగునీరు మరియు పనుల పురోగతిపై టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనీటి ఎద్దటి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి ప్రతి ఇంటికి నీరు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. వేసవికాలంలో ఎండలు

మిగతా 2 లో..



# ఛత్తీస్‌గఢ్‌లో...
# మరణ మృదంగం














వివరాలు 2వ పేజీలో..

బాసగూడెం అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

ఆరుగురు మావోయిస్టులు మృతి

మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు

సంఘటన ప్రాంతంలో ఆయుధాలు మందు గుండు సామగ్రి భారీగా స్వాధీనం

వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్

## ప్రతి ఇంటికి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

తీవ్రత ఎక్కువగా ఉన్నందున గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని రాబోయే మూడు నెలల్లో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా త్రాగునీరు అందించాలన్నారు. గ్రామంలో గల నీటి వసతులు అందుబాటులో ఉన్న అన్ని సౌకర్యాలు హ్యాండ్ పంపులు, బోర్ వెల్స్,మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. బోర్లు, హ్యాండ్, పంపులు మోటార్లు, పైపుల లీకేజీల కు అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులు ను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు తమ పరిధిలోని అన్ని నీటి సరఫరా ప్రాంతాలను ప్రతిరోజు విధిగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అవసరం ఉన్న చోట బోర్ వెల్స్ అద్దె ప్రతిపాదికన ఏర్పాటు చేయాలన్నారు. మిషన్ భగీరథ నీరు బల్క్ సప్లై సరిపోనియెడల సప్లై పెంచాలని మిషన్ భగీరథ అధికారులను ఆమె ఆదేశించారు. ఎస్ డి ఎఫ్ లో ప్రతిపాదించిన పనులను పురోగతిలో ఉన్నవి పూర్తి అయినవి,పూర్తి కావలసినవి, పట్టిక ద్వారా వివరాలను నమోదు చేసి నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా అన్ని మండలాల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహిస్తానని ఎటువంటి పొరపాట్లు లేకుండా ముందుగానే త్రాగునీటి సరఫరా పై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అధికారులకు ఆదేశించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ విద్యా చందన, మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# మరణ మృదంగం

### బాసగూడెం అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్

### ఆరుగురు మావోయిస్టులు మృతి

### మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు

### సంఘటన ప్రాంతంలో ఆయుధాలు మందు గుండు సామగ్రి భారీగా స్వాధీనం

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్

**భద్రాచలం, మార్చి 27, (ప్రజాజ్యోతి):**

తెలంగాణకు సరిహద్దుగా ఉన్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మావోయిస్టులకు భారీగా నష్టం జరిగింది. బాసగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని చీపురుబట్టి సమీప తాలిపేరు నది ఒడ్డున బుధవారం మావోయిస్టులకు పోలీసులకు నడుమ జరిగిన ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్కౌంటర్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర కుమార్ యాదవ్ తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ఉన్నారు. మృతుల్లో ఐదుగురిని పోలీసులు గుర్తించారు. మావోయిస్టు పార్టీ మిలీసియా సెక్రటరీ కమాండర్ మూక, డివిజనల్ మిలీషియా ఛీఫ్ వికాశ్, ఏసీఎం క్యాడర్ నగేష్, సోనీ, గంగిలుగా పోలీసులు గుర్తించారు. హెూలీ పండుగ రోజు ముగ్గురు గ్రామీణులను మావోయిస్టులు హత్య చేసిన సంఘటన నేపథ్యంలో మావోయిస్టుల కోసం కోబ్రా, సిఆర్పిఎఫ్, డిఆర్జి బలగాలు బాసగుడ అటవీ ప్రాంతంలో గాలిస్తుండగా చీపురుబట్టి సమీప అడవిలో మావోయిస్టులు తారసపడి భద్రతా బలగాలపై కాల్పులు జరిపారని, ఆత్మరక్షణ కోసం బలగాలు ఎదురుకాల్పులు జరపడంతో ఆరుగురు మావోయిస్టు చనిపోయారని ఎస్పి తెలిపారు. సుమారు మూడు గంటలపాటు ఏకధాటిగా కాల్పులు జరిగిన అనంతరం ఘటన స్థలంలో వెతికిన భద్రతా బలగాలు ఆరుగురు మావోయిస్టుల మృతదేహాల తోపాటు ఆయుధాలు, మందు గుండు సామాగ్రి మావోయిస్టుల విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎన్కౌంటర్లో గాయపడి తప్పించకపోయిన మావోయిస్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఎదురు కాల్పుల సందర్భంగా ఒక మావోయిస్టు భద్రతాఫలకాలు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం.

## కొనసాగుతూనే ఉన్నా బెల్ట్ షాపుల దందా...!

### ఎమ్మార్పీ రేట్లకే వైన్ షాపులలో లభ్యం

### బెల్ట్ షాపులలో అదనపు దోపిడీ....?

### సిండికేట్ దందా అధికారులకు కనిపించడం లేదా

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు..?

### ఉన్నతాధికారులు జర దృష్టి సారించరూ...!

**టేకులపల్లి, మార్చి 26, ప్రజాజ్యోతి:**


తగ్గేదేలే అంటూ మండలంలో సిండికేట్ దందా నిర్వహిస్తున్నారు. వైన్ షాపులలో ఎమ్మార్పీకే ఇస్తున్నప్పటికీ మందుబాబులను దోచుకునేందుకు గ్రామగ్రామన బెల్ట్ షాపులు పుట్టగొడుగుల వెలుస్తున్నాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదనే చెప్పొచ్చు. అంతే కాకుండా బెల్ట్ షాపుల నిర్వాహకులు ఒక్కొ క్వార్టర్ పై రూ. 40 నుంచి రూ. 60 వసూలు చేస్తున్నట్టు సమాచారం. మరి ముఖ్యంగా మందు బాబులు అలవాటు పడిన బ్రాండ్లు వైన్ షాపులలో లేకపోవడంతో వేరే గత్యంతరం లేక బెల్ట్ షాపుల బాట పడుతున్నారు. ఇదే అదునుగా బెల్ట్ షాపు నిర్వాహకులు మందు బాబుల జేబులను గుల్ల చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ బేఖాతర్ చేస్తూ ఇస్తానుసారంగా కొనసాగుతున్న సిండికేట్ దందాకు మాత్రం కళ్లెం వేసే పరిస్థితి లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మద్యం షాపులకు సమయపాలన ఉంటుంది కానీ బెల్ట్ షాపులకు మాత్రం ఎలాంటి సమయపాలన లేకపోవడంతో దర్జాగా నిర్వహిస్తున్నా కానీ అధికారులకు కనిపించకపోవడం గమనార్హం. టేకులపల్లి, తుమ్మల చెలక, బోడు, ఎర్రాయిగూడెం, కోయగూడెం, సంపత్ నగర్, బొమ్మనపల్లి, మద్రాస్ తండా, కొత్త తండా, ప్రేగల్లపాడు, పాత తండా, బేతంపూడి, బేతంపూడి స్టేజి, 9వ మైల్ తో పాటు అనేక గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు కొనసాగుతున్నట్లు సమాచారం. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులతో పాటు స్థానిక అధికారులు స్పందించి ఎన్నికల కోడ్ నియమ నిబంధనల ప్రకారం అనధికారిక సిండికేట్ ద్వారా కొనసాగుతున్న బెల్టు షాపుల దందాకు కళ్లెం వేసి మందుబాబులను దోపిడి నుండి కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పక్షుల మనుగడ మనందరి బాధ్యత

### దాహార్తి తీర్చి పక్షుల జాతిని రక్షించండి

**మణుగూరు రూరల్, మార్చి 27, ప్రజాజ్యోతి**

వేసవికాలం వచ్చిందంటే ప్రజలకే కాక పక్షులకు సైతం నీరు దొరకక అల్లాడుతుంటాయి. అడవుల్లో వాగులు వంకలు ఎండిపోవడంతో పక్షులు మైదాన ప్రాంతాలకు చేరి నీటి కోసం అన్వేషిస్తాయి. వాటి దాహార్తిని తీర్చేందుకు మనమందరం మానవత దృక్పథంతో నీరు అందించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. అటవీ అధికారులు వైల్డ్ లైఫ్ లో అనేక నీటి వసతులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ మన వంతు సహాయంగా మన ఇంట్లో చిప్పలో చల్లటి నీరు పోసి ఉంచడం వలన అనేక పక్షుల దాహార్తిని తీర్చినవారమవుతాం.



**అంతరించిపోతున్న పిచ్చుకల జాతి..**

పిచ్చుక మనందరికీ తెలిసిన పక్షి ఒకప్పుడు గ్రామాల్లో పట్టణాల్లో ఎక్కడపడితే అక్కడ కనిపించే ఈ పిచ్చుకలు నేడు కనుమరుగవుతున్నాయి. పంట పొలాల్లో పల్లె ముంగిట్లో కిలకిల శబ్దాలు చేస్తూ సందడి చేసే పిచ్చుకలు నేడు కానరాని పరిస్థితి నెలకొంది. ఇండ్ల ముందు గుంపులు గుంపులుగా తిరుగుతూ మనిషి అలికిడి వినగానే తుర్రుమనే పిచ్చుకల సందడి చూడముచ్చటగా ఉండేది. వీటి జీవనశైలి తెలివిగా ఉంటుంది. పొదుగుతాయి వాటి రక్షణ కోసం చెట్లపై గూళ్ళు కట్టుకొని నివసిస్తుంటాయి. అంతేకాక పల్లె గుడిసెలోని చూరల్లో ఇల్లు కట్టుకొని జనావాసాల్లో మమేకమై జీవిస్తుండేవి. నేడు వీటి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. సెల్ టవర్



, రేడియేషన్, ఇంధన కాలుష్యం కారణంగా ఇవి జనజీవనం నుంచి కనుమరుగవుతున్నాయి . శరవేగంగా రూపాంతరం చెందుతున్న పట్టణీకరణ అంతరించిపోయే పర్యావరణం గృహ నిర్మాణంలో మార్పులు రసాయనాలతో కూడిన ఆహార పదార్థాల ద్వారా పిచ్చుకలు కనుమరుగవ్వడానికి ముఖ్య కారణాలుగా చెప్పుకోవచ్చు. నేడు పల్లెల్లో కొందరు రైతులు వీటి ఆహారాన్ని దాహార్తి తీర్చేందుకు వరి కంకులను మొక్కజొన్న కంకులను గుత్తులుగా కట్టి వాటి భవిష్యత్తుకు తోడ్పడుతున్నారు. నేడు పట్టణ అభివృద్ధి ముందుకు సాగడంతో వీటి వినికిడి కూడా తగ్గిపోతుంది అక్టోబర్ మాసంలో కనపడే పాలపిట్ట పల్లెల్లో అంతంత మాత్రంగానే దర్శనమిస్తుంది. గద్ద, కోకిల, రామచిలుక, గోరింక ఇలాంటి పక్షులు మనిషితో మమేకమై తన స్వార్థ ప్రయోజనాలకు చేసుకున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా వీటి భవిష్యత్ మారింది. కొందరు పక్షి జాతి ప్రేమికులు చెబు తున్న సూచన ప్రకారం పక్షి జాతి కొంతవరకు వాడుకోవచ్చునని సూచిస్తున్నారు. కృత్రి మ మై ఊళ్లను ఏర్పాటు చేయడం మట్టి చిప్పలు నీటిని అ ఒదించేంతవరకు కాలుష్యం కలిగితే వీటి భవిష్యత్తును కొంతవరకు రక్షించుకోవచ్చు.

**సెల్‌ఫోన్ లో వాడకమే ప్రధాన కారణం..**

పిచ్చుకల అంతర్ధా నికి సెల్ ఫోన్ టవర్ కారణమని ప్రకటనలో తెలిపారు. ఆర్మీ కాలేజీ నేచురల్ చెర్రీ సెకండ్ ఎస్ పేర్కొన్నారు సెల్ ఫోన్ లో సిగ్నల్స్ తీవ్రతకు పక్షుల అంతర్ధానికి మధ్య ఉన్న సంబంధం గుర్తించేందుకు ఇప్పటికే జరిగిన పలువు అధ్యాయానికి ఈ విషయం స్పష్టమైందని ఆయన వివరించారు సెల్ఫోన్స్ సిగ్నల్స్ తీవ్రత అధికంగా ఉన్న ప్రాంతాల్లో పిచ్చుకలు మనుగడ సాగించ లేవని ఇప్పటికే స్పెయిన్ లో జరిగిన పరిశీలనలో తేటతెల్లమైంది. సెల్ ఫోన్ యాంటీనాల నుండి వెలువడే విద్యుత్ అయస్కాంత తరంగాలు ఈ పక్షులను తరిమేస్తున్నాయని తాజాగా లండన్ లోని బ్రిటిష్ ట్రస్ట్ ఆఫ్ ఆర్నిథాలజి సభ్యులు జరిపిన పరిశోధనలు తేలింది.



# పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెంచాలి: సిఐటియు






**మణుగూరు రూరల్, మార్చి 27, ప్రజాజ్యోతి:**

27 సెంటర్ ఆఫ్ ట్రేడ యూనియన్ (సిఐటియు) మణుగూరు కమిటీ ఆధ్వర్యం లో పెట్రోల్ బంకులు. కార్ షోరూమ్ లో బట్టల షాపుల్లో. పని చేసిన కార్మికులను. సర్వే చేసి. వారి సమస్యలపై సంతకాల సేకరణ చేశారు. ఈ సందర్భంగా. సిఐటియు జిల్లా నాయకులు సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 73వ షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్కు 1948 కనీస వేతనాలు చట్టం ఆధారంగా కనీస వేతనాలు నిర్ణయిస్తూ 2024 జనవరి 29న ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. 2002 మార్చి 31 లో అభ్యంతరాలు. సూచన లు తెలియజేయమని కార్మిక సంఘాలకు జీవోలు పంపారు. సదురు జీవాలను పరిశీలిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల వేతనాలు పెరిగిన ధరలకు ఆధారంగా పెంచలేదు. ఈ నిర్ణయం కార్మికులు కడుపులు కొట్టి యజమానుల బొజ్జలు నింపే విధంగా ఉన్నది. కార్మికుల కనీస వేతన అవసరాలు కూడా పరిగణం లోకి తీసుకోలేదు కార్మిక సంఘాల డిమాండ్లను పక్కనపెట్టి కనీస వేతనాల సలహా మండలి ( 2014 -2023) సూచనలు కూడా పట్టించుకోలేదు యజమాన్యం సంఘాలు తలగ్గినట్టుగా ఉంది. కొత్త సీసాలో పాత సారా మాదిరి పాత జీవులు మూల వేతనానికి పెరిగిన డిఏ పాయింట్లు రేట్లు కలిపి కొత్తగా మూల వేతనాలు నిర్ణయించింది. దీనివల్ల కార్మికుల వేతనాలు ఏ మాత్రం పెరగక పోగా పెరిగిన ధరల ప్రకారం చూస్తే ఇంకా బాగా తగ్గాయి. ఈ విధానాన్ని సీఐటీయూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఆక్ట్రాయిడ్ ఫార్ములా.

సుప్రీం కోర్టు జడ్జిమెంట్ ప్రకారం శాస్త్రీయంగా కనీస వేతనాలు నిర్ణయించాలని కోరు తున్నది. పెరిగిన ధరల ఆధారంగా కనీస వేతనం. 26 వేల రూపాయలు తగ్గకుండా నిర్ణయించాలని సిఐటి యు డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్య క్రమంలో. ఎం హేమంతరావు. ప్రసాద్. వినోద్. సాయి కుమార్. హెచ్పి పెట్రోల్ బంకు కార్మికులు. ఇండియన్ పెట్రోల్ బంక్ కార్మికులు. మారుతి సుజుకి కారు. కార్మికులు. హోండా షోరూం కార్మికులు. బట్టల షాప్ పనిచేసే కార్మికులు. మరి కొంతమంది పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా గౌరిశెట్టి



**ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి:**

ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన గౌరిశెట్టి కృష్ణను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ నియామక ఉత్తర్వులను అందజేశారు. బుధవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో జరిగిన కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమించారు. ఈ సందర్భంగా గౌరిశెట్టి కృష్ణ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ లకు ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తూ పార్టీ ఆదేశాలను అనుసరించి కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రతీ కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తానని తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు కృషి చేస్తాననన్నారు. తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కోదుమూరు దయాకర్ రావు, జిల్లా అధ్యక్షుడు కేశ బోయిన నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదుమూరు కోటేశ్వరరావులకు కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడిగా నియమితులైన గౌరిశెట్టి కృష్ణను కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానిక ఆర్యవైశ్య, పట్టణ పుర ప్రముఖులు, వాసవి క్లబ్ సభ్యులు, అభినందించారు.

# పీకేఓసి లో దుమ్ము వెలువడకుండా చర్యలు తీసుకోవాలి



**మణుగూరు, మార్చి 27, ప్రజాజ్యోతి**

పీకేఓసి-2, ఓసి-4 నందు ఉన్నటివంటి క్రషర్లు వల్ల అధికముగా దుమ్ము వెలువడుతుండటం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, విషయం పైనా ప్రాజెక్ట్ ఆఫీసర్ కు పలుమార్లు వినతి పత్రం అందజేసిన చర్యలు తీసుకోవడం లేదని ఐఎన్టియుసి మణుగూరు బ్రాంచ్ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుమ్ము కారణంగా కార్మికులు ఆనారోగ్యాల పాలవుతున్నారన్నారు. పీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసరు కు ఫిర్యాదు చేసిన కొంచెం కూడా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. అధికారులకు ఉత్పత్తి పై ఉన్నా శ్రద్ధ కార్మికుల ఆరోగ్యాలపై లేదనీ అన్నారు. ఇప్పటికైనా పీకే ఓసి ప్రాజెక్ట్ ఆఫీసర్ స్పందించి దుమ్ము కలుష్యం పై చర్యలు తిసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచి సెక్రటరీలు గట్టయ్య యాదవ్, షాబుద్ధిన్, ఎస్ రాములు, మస్తాన్, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జయరాజు, శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ సంతోష్ చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంకటహర గణపతి ప్రతిష్ట

## భారీగా తరలివచ్చిన భక్తులు



**అశ్వారావుపేట, మార్చి 27, ప్రజాజ్యోతి:**

నియోజకవర్గ కేంద్రంలోని అల్లూరి సీతారామరాజు కాలనీలో నూతనంగా నిర్మించిన సంకటహర వినాయక ఆలయంలో విగ్రహప్రతిష్ఠ మహోత్సవం బుధవారం శాస్త్రోక్తంగా నిర్వ హించారు. వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు, భక్తుల గణపతి నామస్మరణ మధ్య ఘనంగా జరిగింది. వేదపండితుల మంత్రపఠనంతో విశేష పూజలు చేసి హెూమాలు, యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో పలువురు స్థానికులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### స్వామీ దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ అనంతరం సంకటహర వినాయకుని అశ్వారావు పేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పలువురు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిల్లా రాంబాబు కుటుంబానికి డ్రైవర్లు నగదు సహాయం



**బూర్గంపాడు, మార్చి 27, ప్రజాజ్యోతి:**

మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన బిల్లా రాంబాబు వయస్సు 35 సంవత్సరాలు, ఇతనికి ఇద్దరు ఆడపిల్లలు కలరు (మొదటి పాప సరిష్మ 9వ తరగతి, రెండవ పాప హరిణి 6వ తరగతి చదువుతున్నారు) వీరిది చాలా నిరుపేద కుటుంబం అయినప్పటికీ దేవుడిచ్చిన కాళ్లు, రెక్కలను ఆయుదంగా మలుచుకొని లారీడ్రైవర్ గా జీవనోపాధి సాగిస్తూ భార్య, పిల్లల ఆలనా పాలన చూసుకునేవాడు విధి ఈ కుటుంబాన్ని ఉరితాడు రూపంలో చిన్నాభిన్నం చేసింది కొంతకాలంగా కుటుంబంలో తరచుగా భార్య భర్తల మధ్య గొడవలు రావడం సహించలేక బలవన్మరణానికి పాల్పడి అనంత లోకానికి వెళ్లిపోయాడు ఈ మరణ వార్త తెలుసుకున్న లారీ డ్రైవర్లు చేయి చేయి కలిపి వారికి వచ్చే నెల వారి జీతంలో నుంచి కొంతమంది 25 వేల రూపాయల నగదును కూడబెట్టి మృతుని కుమార్తెకు ఆర్థికంగా సహాయం చేసి డ్రైవర్ల ఐక్యతను చాటారు.

## ఉపాధి హామీ పథకం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం

**బూర్గంపహాడ్ మార్చి 27 ప్రజాజ్యోతి**

మండల కేంద్రంలోని రైతు వేదిక నందు బుధవారం ఏర్పాటు చేశారు. పిఆర్ ఆర్ డి కమిషనర్ ,జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా సంయుక్త ఆదేశాలతో శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో జములా రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేశారు శిక్షణ కార్యక్రమంలో బూర్గంపహాడ్, భద్రాచలం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ మెట్లు అందరికీ ఉపాధి హామీ ప్రత్యేక శిక్షణ కార్యక్రమం బూర్గంపాడు రైతు వేదిక నందు ఈ సమావేశంలో లేబర్ మొబిలైజేషన్, యావరేజ్ వేజ్, కూలీలకు గరిష్ట వేతనం 272 వచ్చే విధంగా మార్కౌట్ ఇవ్వడం వంటి అంశాల పైన శిక్షణ



ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ శర్మ, ఏపీవో విజయలక్ష్మి, టిఏ లు వెంకటలక్ష్మి,స్వాతి ,వెంకట్ , ములకలపల్లి ఏపీవో హుస్సేన్, టిఏలు, భద్రాచలం ఏపీఓ అపర్ణ , టిఏలు అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు , ఉపాధి హామీ మెట్లు పాల్గొన్నారు.

## కార్మికుల పని వేళలు మార్చాలి

**ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి:**

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కార్మికుల పని వేళలు మార్చాలని టిపియం డబ్ల్యూయు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి కోరారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో పనిచేస్తున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు రోజురోజుకు పెరుగుతున్న ఎండ వేడిమి వల్ల వడదెబ్బలకు గురి అవుతారన్నారు. నిత్యం ఎండలో పనిచేస్తున్న కార్మికులు తీవ్ర అనారోగ్యాల బారిన పడకుండా ప్రతి సంవత్సరం యూనియన్ విజ్ఞప్తి మేరకు మున్సిపల్ అధికారులు వేసవికాలం పని వేళలు మార్చుతూ



వస్తున్నారని గుర్తు చేశారు. ఈ సంవత్సరంలో సైతం పనివేళలు వెంటనే మార్చి కార్మికులు అనారోగ్యానికి గురికాకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయని కృష్ణ వెంకన్న, వేణు, ఉమా, దుర్గా, అరుణ, వరలక్ష్మి, రామచంద్రయ్య, కృష్ణవేణి, అనిల్ పాల్గొన్నారు.

# పలు వివాహ వేడుకల కార్యక్రమాలలో పాల్గొన్న పాయం

**బూర్గంపహాడ్ మార్చి 27 ప్రజాజ్యోతి**



బూర్గంపహాడ్ మండల పరిధిలో పినపాక నియోజకవర్గం శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు బుధవారం పలు ప్రైవేట్ కార్యక్రమాలు పాల్గొన్నారు. ముందుగా నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఐ టి సి వై ఎస్ ఆర్ ట్రేడ్ యూనియన్ నాయకులు గదర్ రామకోటిరెడ్డి కుమార్తె వివాహ వేడుక లో పాల్గొన్నారు. ఆయుష్ రెడ్డిని ప్రసాద్ రెడ్డి లను ఆశీర్వదించారు. అనంతరం ఉప్పు సాక గ్రామంలో ఎడమ రామారావు మనవరాలు పుట్టినరోజు వేడుక లో పాల్గొని ఆశీర్వదించారు. ఆయన వెంట పిఎసిఎస్ మాజీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీపురం ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మారం వెంకటేశ్వర్ రెడ్డి, భజన ప్రసాద్, క్రాంతి రెడ్డి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోటీ...!

**-నేడే ఎన్నికలు**

**ఇల్లందు, మార్చి 27, ప్రజాజ్యోతి:**







తెలంగాణ రాష్ట్ర బార్ అసోసియేషన్ ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు ఈనెల 28న జరగనున్న ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్ష ఎన్నికకు త్రిముఖ పోటీ నెలకొంది. పెద్దూరి వెంకట నరసయ్య, పసుపులేటి యాకయ్య, భూక్య రవికుమార్ నాయక్ లు అధ్యక్ష పదవి అభ్యర్థుల రేసులో ఉన్నారు. కాగా ఇప్పటికే ఒక ఉపాధ్యక్ష స్థానం పెండింగ్ లో ఉండడం జరిగింది. ప్రధాన కార్యదర్శి కాంపెల్లి ఉమామహేశ్వర రావు, సంయుక్త కార్యదర్శిగా కీర్తి కార్తిక్, కోశాధికారిగా చినుముల నవీన్ కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నికను ఎన్నికల అధికారి మామిడి సత్య ప్రకాష్ బుధవారం అధికారికంగా ప్రకటించారు. బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవం కావడంతో బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నేడు జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో న్యాయవాదులు ఎవరిని ఆదరిస్తారో తెలియాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారితో పాటు సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు, న్యాయవాద గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్స్‌ని అభినందించిన డీఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు క్రైమ్, మార్చి 27, ప్రజాజ్యోతి**

ఉత్తమంగా విధులు నిర్వహించిన మణుగూరు టిఎస్పి కానిస్టేబుల్ వినయ్, కానిస్టేబుల్ సత్యనారాయణ ను, డిఎస్పి రవీందర్ రెడ్డి, సీఐ సతీష్ కుమార్ బుధవారం అభినందించారు. మణుగూరు కొండాయిగూడెం లో హెూలీ పండుగ నేపథ్యంలో గోదావరి నదిలో స్నానానికి దిగి మునిగిపోతున్న ముగ్గురు వ్యక్తులను ప్రాణాలు సైతం లెక్కచేయకుండా కాపాడిన సంఘటనలో టిఎస్ఎస్పి కానిస్టేబుల్ వినయ్ తో పాటు కానిస్టేబుల్ సత్యనారాయణ లకు మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి క్యాష్ రివార్డ్ అందజేశారు.



# అసాంఘిక కార్యకలాపాలకు అడ్డా ఆ స్థలం...!

**చీకటి పడితే మందుబాబుల చిందులు....?**

**సింగరేణి స్కూల్ గ్రౌండ్ లో విచ్చలవిడిగా...?**

**మద్యం సేవిస్తున్న అధికారులకు కనిపించడం లేదా...?**

**అధికారులు చొరవ చూపాలని వేడుకోలు...**

**ఇల్లందు, మార్చి 25, ప్రజాజ్యోతి:**

మందుబాబులకు బడి, గుడి అనే వ్యత్యాసం తెలియకుండా వ్యవహరించడం బాధాకరం. మరి ఆకతాయిలకు ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. జేకే కాలనీ సింగరేణి హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో చీకటి పడితే మందుబాబులు అక్కడికి చేరుకొని తీవ్రంగా మద్యం సేవిస్తున్నట్లు సమాచారం. మందుతో పాటు సిగరెట్లు తాగుతూ ఆ ప్రాంత ప్రజలను సైతం భయభ్రాంతులకు గురి చేస్తున్నట్టు సమాచారం. ఎవరైనా అడిగే సాహసం చేస్తే దాడి చేసేందుకు వెనకాడడం లేదని తెలుస్తుంది. చీకటి పడితే ఆ ప్రాంత ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి పదుల సంఖ్యలో ఆకతాయిలు ఇక్కడికి వచ్చి మద్యాన్ని సేవిస్తూ హాల్ చల్ చేస్తున్నట్లు విమర్శలు ఉన్నాయి. సింగరేణి సెక్యూరిటీ విభాగం ఎలాంటి గస్తి నిర్వహించడం లేదని దానికి ఇదే నిదర్శనమనే ఆరోపణలు ఉన్నాయి. సింగరేణి సంస్థలో సెక్యూరిటీ విభాగంలో పర్మనెంట్ కార్మికులతో పాటు, కాంట్రాక్టు పద్ధతిలో సెక్యూరిటీ గార్డులను నియమించినప్పటికీ వారి విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ మధ్యకాలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులు, మీద కార్యక్రమాల నేపథ్యంలో సింగరేణి పాఠశాల క్రీడా మైదానానికి ప్రధాన గేటు తెరిచి ఉండడం, అంతేకాకుండా గేటుకు తాళం వేసినప్పటికీ మందుబాబులు దర్జాగా గ్రౌండ్ లోకి వెళ్లి మద్యం చేయిస్తున్నట్లు పక్కా సమాచారం. ఉదయం వాకింగ్ కు వచ్చే వారికి మద్యం బాటిల్లు దర్శనం వేయడం గమనార్హం. ఇప్పటికైనా సింగరేణి సెక్యూరిటీ విభాగ అధికారులు స్పందించి రాత్రి సమయంలో జెకె కాలనీలోని సింగరేణి హై స్కూల్ క్రీడామైదానంలో పూర్తిస్థాయిలో గస్తీ ఏర్పాటు చేయాలని పలువురు కోరుచున్నారు.